


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 173 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 31 బుధవారం జులై 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-

# కేసీఆర్... నయా ప్లాన్



**నియోజకవర్గాల వారిగా కొత్త నాయకుల ఎన్నిక**

**బీఆర్ఎస్ అధినేత కసరత్తులు**

**ఇప్పటికే జాబితా సిద్ధం**

**కొత్త పంథాను ఎంచుకున్న గులాబీ బాస్**

**దాదాపు 80కు పైగా నియోజకవర్గాల్లో మార్పు**

> స్థానిక నాయకత్వంపై అసంతృప్తి పార్టీ పరాజయానికి ఒక కారణంగా గుర్తించారు. వారు జనంలోకి పెద్దగా వెళ్లకపోవడంతో పాటు తమ అనుచరులకే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ముఖ్యమైన అనుచరులు గ్రామాల్లో చేసిన వీరంగం కూడా పార్టీ ఘోర పరాజయానికి కారణంగా భావిస్తున్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఒక్క స్థానం కూడా ప్రజలు ఇవ్వకుండా పక్కన కూర్చోబెట్టారు. ఇలాంటి పరిస్థితి బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేదు˜కేసీఆర్ నాయకత్వంపై ఇప్పటికీ నమ్మకం ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం వల్ల రాజకీయంగా ఇబ్బందులు తప్పవని పార్టీ నాయకత్వం భావిస్తున్నారు

**ఎడిటర్ అనిల్ కుమార్ :** బిర్ఎస్ పార్టీ కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. వరస ఓటములతో కుదేలయిపోయిన ఆ పార్టీ ఇక సంచలన నిర్ణయాలను తీసుకోవాలని భావిస్తుంది. లేకుంటే పార్టీ మనుగడ కష్టసాధ్యమని అగ్రనాయకత్వం గుర్తించినట్లుంది. అందుకోసమే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ దీనిపై కసరత్తులు ప్రారంభించారని తెలిసింది. ప్రస్తుతం ఉన్న నాయకత్వాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అప్పుడే ప్రజలు కొంత పార్టీ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నాయి. కొత్త వారికి అవకాశాలు కల్పిస్తే ప్రజల్లో వ్యతిరేకత ఉండదని, దీంతో పాటు న్యూ ఫేస్ లు జనం ముందుకు తేవడం వల్ల కొంత పాజిటివ్ వే లో వెళ్లవచ్చున్న వ్యూహంలో ఉన్నారు గులాబీ బాస్. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. తాము ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా ప్రజల్లో ఎక్కడో అసంతృప్తి, అసహనం ఫలితాల ద్వారా వెల్లడయింది. స్థానిక నాయకత్వంపై అసంతృప్తి పార్టీ పరాజయానికి ఒక కారణంగా గుర్తించారు. వారు జనంలోకి పెద్దగా వెళ్లకపోవడంతో పాటు తమ అనుచరులకే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ముఖ్యమైన అనుచరులు గ్రామాల్లో చేసిన వీరంగం కూడా పార్టీ ఘోర పరాజయానికి కారణంగా భావిస్తున్నారు. అందుకే పార్లమెంటు

మిగతా 2లో

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై
# హైకోర్టులో విచారణ

**విచారణను ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద గౌడ్ దాఖలు చేసిన పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

2

# త్వరలో రేషన్ కార్డులు

**ఆగస్టు1న విధివిధానాలు ఖరారు చేస్తాం**

**రేషన్‌కార్డులకు సన్నబియ్యం: మంత్రి ఉత్తమ్‌కుమార్**



అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కేబినెట్ భేటీలో విధివిధానాలు ఖారారు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వనున్నట్లు వివరించారు

2

# రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల

**నిధులు విడుదల..చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**



తెలంగాణలో రైతులకు రేవంత్ సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది.రైతు రుణమాఫీ రెండోవిడత విడుదల చేసింది. రెండు విడత రుణ మాఫీలో భాగంగా లక్షన్నరలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసింది. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఈ రుణమాఫీని విడుదల చేశారు

2

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్

**రైల్వే శాఖ కీలక నిర్ణయం**

**ప్రయాణికుల కోసం కొత్త మార్గం**

**ఇప్పటికే పూర్తయిన ప్రైవేటు ఏజెన్సీ సర్వే**

**హైదరాబాద్, జూలై 30,** తెలంగాణలోని ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల రైల్వే తీపి కబురు చెప్పింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. ఎప్పుడో నిజాం కాలంలో ఏర్పాటైన జహీరాబాద్ వయా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గం సెకండ్ లైన్ మంజూరు చేస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని ట్రైన్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కొత్త ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ మార్గం డబ్లింగ్ పనులతో పాటు తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్ వరకు మరో కొత్త ట్రైన్ లైన్ ఏర్పాటుకు ఇటీవల సర్వే పనులు పూర్తయ్యాయి. ఈ మార్గాల్లో ట్రైన్ ప్రయాణికులతో పాటు సరకు రవాణా కోసం తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్‌ను కలుపుతూ ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. రూ. 1,350 కోట్ల నిధులతో 75 కి.మీ. పొడవునా ఈ కొత్త రైలు మార్గాన్ని నిర్మించనున్నారు. దీంతో తెలంగాణలోని జహీరాబాద్, బంట్వారం, పెద్దేముల్ మండలాల మీదుగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని కుంచవరం తాలుకా ప్రాంతం వరకు ట్రైన్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో




పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన జహీరాబాద్ సిటీకి మరో ట్రైన్ మార్గం కూడా అనుసంధానం కానుంది. జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్-మల్‌చెల్మ గ్రామాలు, కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి-బడంపేట్ గ్రామాలు, కర్ణాటకలోని కుంచవరం, వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని పెద్దేముల్, బొప్పనారం మండలంలోని ఇందూరు, తట్టేపల్లి, గొట్లపల్లి, తాండూరు మండలం కరణ్‌కోట్, మల్కాపూర్, చెల్కటూర్ గ్రామాల్లో కొత్త సేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇక జహీరాబాద్ మీదుగా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గాన్ని రెండో లైన్‌గా మార్చితే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ప్రయాణాలు సాగించేవారికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మార్గంలో మొత్తం

మిగతా 2లో

## విద్యుత్ కమిషన్‌కు
# కొత్త చైర్మన్

**సుప్రీం ఆదేశాల మేరకు జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియామకం**



తెలంగాణలో విద్యుత్ విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు.

2

# మహిళా భద్రతపై దృష్టి సారించాలి

**సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి..!**

**ఒకే రోజు నాలుగు అత్యాచారాలు బాధాకరం**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



రాష్ట్రంలో జరుగుతున్న వరుస అత్యాచార ఘటనలపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే రోజు రాష్ట్రంలో నాలుగు అత్యాచారాలు జరుగడం బాధాకరమన్నారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## తెలంగాణకు కొత్త రైల్వే లైన్

270 కి.మీ. పొడవున రెండో లైన్ ఏర్పాటు పూర్తయితే రైళ్ల సంఖ్య కూడా పెరగనుంది. ఈ మార్గంలో 20 స్టేషన్ల మీదుగా అదనపు దూర ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లు పరుగులు తీయనున్నాయి. పాత మార్గం కావడంతో భూసేకరణ పెద్దగా అవసరం ఉండకపోవచ్చు. దీంతో త్వరలోనే రెండో లైన్ నిర్మాణ పనులు పట్టాలెక్కనున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారుఈ ట్రైన్ మార్గం నిర్మాణం కోసం ఇప్పటికే ప్రైవేటు ఏజెన్సీ సర్వే పూర్తి చేసింది. ఆ సంస్థ తమ నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు సమర్పించింది. కొత్త ట్రైన్ మార్గంలో గేట్లు అవసరం లేకుండా ఆర్వోబీలు నిర్మించనున్నారు. అండర్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికులను నిర్దేశించిన గమ్యాలకు చేర్చేలా నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ట్రైన్ మార్గాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేపడితే రెండు మార్గాలకు మహర్దశ పట్టనుంది.

## త్వరలో రేషన్ కార్డులు జారీ

హైదరాబాద్: అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కేబినెట్ భేటీలో విధివిధానాలు ఖారారు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వనున్నట్లు వివరించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500 సిలిండర్ ఇస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ రేషన్ కార్డుపై అడిగిన ప్రశ్నకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారు. మంగళవారం పౌరసరఫరాలశాఖ పద్దులపై వాడివేడి చర్చలు జరిగాయి.

కెసిఆర్ చర్యలతో రాష్ట్రంలో ధాన్యం గణనీయంగా పెరిగిందని బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయలేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల కోసం గ్లోబల్ టెండర్లు ఎందుకు పిలవలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సన్నబియ్యం టెండర్లు రద్దు చేశారా? లేదా అని ప్రశ్నలు వేశారు. కొత్త రేషన్ కార్డులు అన్నారు, ఎప్పుడు ఇస్తారని అడిగారు. కరీంనగర్ పర్యాటక ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోస్తే సాగు, తాగునీటి ఇబ్బందులు రావని మాజీ మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. శాసనసభలో సోమవారం నుంచి గరంగరం చర్చలు జరుగుతున్నాయి.

## మహిళా భద్రతపై దృష్టి సారించాలి

హైదరాబాద్: రాష్ట్రంలో జరుగుతున్న వరుస అత్యాచార ఘటనలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే రోజు రాష్ట్రంలో నాలుగు అత్యాచారాలు జరుగడం బాధాకరమన్నారు. సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మహిళలకు భద్రత కరువైందని, పెరిగిన అత్యాచారాల గురించి అసెంబ్లీలో మాట్లాడి 48గంటలు కూడా కాలేదన్నారు.
చట్టాలు చేసే అసెంబ్లీలో మనం ఉండి ఎందుకనే స్వీయ ప్రశ్న వేసుకోవాల్సిన తరుణమన్నారు.

మహిళా భద్రతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో ఇలాంటి ఘటనలు వరుసగా జరగటం ఆందోళనకరమన్నారు. వనస్థలీపురం పీఎస్ పరిధిలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై సామూహిక లైంగిక దాడి, ఓయూ పీఎస్ పరిధిలో ప్రయాణికురాలిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అఘాయిత్యం, నల్గొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై లైంగిక దాడి, నిర్మల్ నుంచి ప్రకాశం వెళ్తున్న ట్రావెల్ బస్సులో మహిళపై డ్రైవర్ లైంగిక దాడి ఘటనలు జరిగాయన్నారు. బాధితులకు భరోసా కల్పించాలని.. నిందితులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఘనంగా సింగరేణి సీఎండి జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెంతెలంగాణా కు మణిహారం సింగరేణి కాలరీస్ కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి పురోభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్న బలరాం నాయక్ జన్మదిన వేడుకలు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. సిఎండి కోసం కార్మిక సంఘాలు కార్యక్రమం నిర్వహించటం ప్రత్యేకత ను చాటుకుంది. సిఎండి బలరాం నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు కార్మిక సంఘాలు, రాజకీయ ప్రతినిధుల సమక్షం లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నేత వంగా వెంకట్, కాంగ్రెస్ నేత కోనేరు సత్యనారాయణ లు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి శ్రమించి సింగరేణి లాంటి అగ్రశ్రేణి సంస్థ లో సిఎండి స్థాయికి ఎదిగిన బలరాం నాయక్ సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ కార్మిక, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు.

## కేసీఆర్ నయా ప్లాన్ ?

ఎన్నికల్లోనూ ఒక్క స్థానం కూడా ప్రజలు ఇవ్వకుండా పక్కన కూర్చోబెట్టారు. ఇలాంటి పరిస్థితి బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేదు˜ కసీఆర్ నాయకత్వంపై ఇప్పటికీ నమ్మకం ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం వల్ల రాజకీయంగా ఇబ్బందులు తప్పవని పార్టీ నాయకత్వం భావిస్తున్నారు అందుకోసమే నియోజకవర్గాల వారీగా కొత్త నేతలను ఎంపిక చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. వారికి ఇన్‌ఛార్జి బాధ్యతలను ఇప్పటి నుంచే అప్పగించాలని యోచిస్తున్నారు. ఆర్థికంగా బలమైన నేతలతో పాటు సామాజికపరంగా కూడా పేరున్న నేతలను ఇన్‌ఛార్జులను నియమించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే దీనికి సంబంధించిన జాబితా తయారవుతుందని తెలిసింది. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి ముగ్గురు నుంచి నలుగురు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ంసేవా భావం ఎక్కువగా ఉన్నవారితో పాటు ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించేవారిని నేతలుగా ఎంపిక చేయాలని చూస్తున్నారు. పాత నేతలపై ఉన్న పేరు ఇప్పట్లో తొలగిపోయేలా లేదని గులాబీ బాస్ కూడా తనకు అందిన నివేదికల ద్వారా తెలుసుకుని ఆయన ఈ కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఎక్కువ నియోజకవర్గాల్లో అంటే దాదాపు ఎనభైకి పైగా నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చి కొత్త వారిని నియమించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అంతా ఒకే అయితే జిల్లాల వారీగా పాతనేతలను పిలిపించి వారితో మాట్లాడిన తర్వాత గులాబీ బాస్ ఈ పేర్లను ఫైనల్ చేయనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వారికి పదవులు ఇస్తామని చెప్పి ఒప్పించే ప్రయత్నం చేయాలన్న నిర్ణయానికి కూడా కేసీఆర్ వచ్చినట్లు తెలిసింది. మరి కేసీఆర్ నయా ప్లాన్ ఎంత మేరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి మరి.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద గౌడ్ దాఖలు చేసిన పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొంది.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్‌లపై అనర్హత వేటువేయాలని పిటిషన్లు కోరారు. అనర్హత వేటువేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. పిటిషనర్ల తరఫున గండ్ర మోహనరావు వాదనలు వినిపించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కోర్టుకు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను గండ్ర ప్రస్తావించారు. కోర్టు విచారణను ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా వేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది.. కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. దాంతో ముగ్గురు ఎమ్మెల్యేలపై అర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనర్హత విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంపై హైకోర్టును ఆశ్రయించారు.

## రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల..

హైదరాబాద్తెలంగాణలో రైతులకు రేవంత్ సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది.రైతు రుణమాఫీ రెండోవిడత విడుదల చేసింది. రెండు విడత రుణ మాఫీలో భాగంగా లక్షన్నరలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసింది. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఈ రుణమాఫీని విడుదల చేశారు.జిల్లాల వారీగా రుణమాఫీ పొందిన వారి వివరాలు చూస్తే..నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు జమ చేసింది సర్కార్.నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు,సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు విడుదల చేసింది.సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు,సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు కేటాయించింది.ఖమ్మం జిల్లాలో 33వేల 942 రైతులకు 262 కోట్లు,రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు,
మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 విడుదల చేసింది తెలంగాణ సర్కార్.ఇక వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు రిలీజ్ చేసింది.మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు,
నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు,కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు విడుదల చేసింది సర్కార్.కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు,నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు,యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు.జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద రిలీజ్ చేసింది ప్రభుత్వం.

## విద్యుత్ కమిషన్‌కు కొత్త చైర్మన్

హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు.విచారణ జరుగుతున్న సమయంలో కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మంగళవారం నూతన చైర్మన్‌ను నియమించింది.

## కొండాకు బీజేపీ విప్

హైదరాబాద్, జూలై 30 తెలంగాణ అధ్యక్షుడ్ని ప్రకటించబోతోంది బీజేపీ హైకమాండ్. బలమైన సామాజిక వర్గాల నుంచి ఎలాంటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త తీసుకుంటోంది. ఈ క్రమంలో కులాలకు ప్రాధాన్యత ఇచ్చినట్టు కనిపిస్తోంది. ఇందులోభాగంగానే తెలంగాణలో బలమైన రెడ్డి సామాజికవర్గంపై కన్నేసింది తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ చేసింది. నెక్ట్స్ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. ఇందులో భాగంగా అగ్రకులాలపై కన్నేసింది. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని, లేకుంటే కష్టమన్నది బీజేపీ పెద్దలకు క్లియర్‌గా అర్థమైంది. ఈ క్రమంలో ఆ వర్గానికి కేంద్రంలో ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది.ఇప్పటికే సీనియర్ నేత కిషన్‌రెడ్డిని మోదీ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన బండి సంజయ్‌కు సైతం మంత్రివర్గంలో స్థానం కల్పించారు. ఇక చేవెళ్ల ఎంపీగా గెలిచిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బీజేపీ హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించింది. లోక్‌సభలో ఆ పార్టీ విప్‌గా నియమించింది. దీంతో తెలంగాణలో రెడ్డి కమ్యూనిటీకి తాము ప్రయార్టీ ఇస్తున్నామనే సంకేతాలు కేడర్‌కి పంపినట్లైంది. తెలంగాణ అధ్యక్ష రేసులో ఈటెల రాజేందర్ ఉన్నారు.కొండాకు విప్ పదవి ఇచ్చారుమొత్తానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పటినుంచి బీజేపీ రూట్‌క్లియర్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరి రాబోయే రోజుల్లో తెలంగాణ బీజేపీలో ఇంకెన్ని మార్పులు చోటు చేసుకుంటాయో చూడాలి.

## విడాకులు కోరుతూ కోర్టును

## ఆశ్రయించిన మహిళ పై హైకోర్టు ఆగ్రహం

బెంగళూరు జూలై 30భర్త నుంచి విడాకులు కోరుతూ కోర్టుకెక్కిన మహిళ పిటిషన్‌ను చూసిన న్యాయమూర్తి తొలుత ఆశ్చర్యపోయారు. ఆపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన 32 ఏళ్ల మహిళ భర్త నుంచి విడాకులు కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది.విచారణ సందర్భంగా ఆమె భర్త వినిపించిన వాదనలు విని న్యాయమూర్తి ఆశ్చర్యపోయారు. తాను ఆమెకు ఏడో భర్తనని, శ్రీమంతులను చూసి పెళ్లి చేసుకోవడం? ఆపై ఏదో ఒక సాకు చెప్పి విడాకులు తీసుకోవడం చేస్తోందని వివరించారు. దాంతో ఆమె మోసం బయటపడింది. గత ఆరేళ్లలో ఆమె ఆరుగురిని పెళ్లాడింది. ఆరు నెలల తర్వాత అత్తింటి వారిపైనా, భర్తపైనా గృహహింస కేసులు పెట్టేది. రాజీ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసేది. దీంతో వారు గత్యంతరం లేక అడిగినంత ఇచ్చి బతుకు జీవుడా అని తప్పుకునేవారు. ఇలా ఇప్పటికే ఆరుగురికి విడాకులిచ్చింది.తాజాగా, ఏడో భర్తపైనా కోర్టుకెక్కగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మహిళపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ భర్తతోనూ ఎక్కువ రోజులు కలిసి ఉండకపోవడమంటే అందులో మీ తప్పే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కేసు తదుపరి విచారణను ఆగస్టు 21కి వాయిదా వేశారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్




అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) ఎ నుండి ఎఫ్ మరియు 22 (2) (ఏ) %డ% ( బి), %డ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 1 తారీకు 8 నేల ఉదయం 6:00 నుండి 16 తారీకు–08నేల–ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 1 తారీకు 8 నేల– ఉదయం 6 గంటల నుండి తేదీ: 16 తారీకు 8 నెల– ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఎ), 45డి బి (ఏ), 65డి బి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %డ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీఎస్, సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం.

### అన్నదానం పుణ్య కార్యం.



అక్షరవిజేత కోదాడ కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలం చిలుకూరు గ్రామం లో నేషనల్ హైవే 167 రహదారిపై కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం చివరి మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ఎలమంచి శ్రీనివాస చౌదరి సాఫ్ట్వేర్ ఉద్యోగి అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా సామాజిక కార్యక్రమాలకు దేవాలయాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. ఆలయ ధర్మకర్త రజనీకాంత్ శర్మ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున అభిషేకాలు, ఆకు పూజ, ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు స్వామివారి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దాత చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కట్టా శ్రీనివాస్, శాఖమూరి పాపారావు, జింకల వీరాంజనేయులు, తంగెళ్ల గోపరాజు, వెంగళ్ రెడ్డి, నారాయణరెడ్డి ,డాక్టర్ రామారావు ,ఆలయ అధ్యక్షులు కొడారు వెంకటేశ్వరరావు ,వైస్ చైర్మన్, మాధవరపు లక్ష్మయ్య ,డైరెక్టర్ భద్రయ్య, లక్ష్మి, రోజా భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖుల ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

### రాముని కోసమే జీవితం అంకితం చేసిన గొప్ప రామభక్తుడు
### – గజ్వేల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా వారికి మంగళవారం నాడు వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ రామనామమే ఊపిరిగా రామకోటి నామాన్ని లిఖింపజేస్తూ ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నుండి రాముని సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రామభక్తుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమురవెల్లి సంపత్, నాయకులు నంగునూరి విజయ్, చకిలం సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిద్దేశ్వర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత

అక్షర విజేత,చొప్పదండి:చొప్పదండి మండలం రుక్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో రూ. 10,000 విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను దాత లయన్ జిల్లా 320జి అడ్మినిస్ట్రేటర్ లయన్ ఎం ఎల్ ఎన్ రెడ్డి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ఎంఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం ఎస్ వి డి జి భద్రేశం, సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తౌడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు కిషోర్, ప్రోగ్రాం చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మికాంతం, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, లయన్ సభ్యులు దూస రాము, తాటిపెల్లి శివకుమార్, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, శ్రీధర్, సురేందర్, శ్రీవాణి, శారద, ఉమాదేవి, మల్లికార్జున్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# ఉపాధి హామీ కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలి

### పి ఓ డబ్ల్యు స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత,



అక్షర విజేత దుగ్గొండి తెలంగాణ రైతు కూలీ సంఘం మరియు పిఓడబ్ల్యు స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ దుగ్గొండి మండల తహసిల్దార్ మరియు ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఉపాధి హామీ ముగించి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు ఉపాధి హామీ డబ్బులు ఇవ్వలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారుఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్, కుమారస్వామి అనిత సురేష్ రాజ్ కుమార్ గట్టు మొగిలి తదితరులు పాల్గొన్నారు,

# షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్లో గల అప్నా బజార్ శుభకరం దుకాణంలో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల దుకాణంలో గల వస్తువులన్నీ పూర్తిగా కాలిపోయాయి. దుకాణంలో మంటలు చెలరేగడంతో పక్కన షాప్ వారు షఫీ కి సమాచారం అందించడంతో వ్యాపారి షఫీతో పాటుగా పలువురు వ్యాపారులు నీళ్లు చల్లి మంటలు ఆర్పి వేశారు. అయినప్పటికీ దాదాపు 10 లక్షల రూపాయల వస్తువులన్నీ కాలి బూడిద అయ్యాయని వ్యాపారి తెలిపారు.

# మానవత్వాన్ని చాటిన త్రీ టౌన్ కానిస్టేబుల్

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట పట్టణం కరీంనగర్ రోడ్ లో ఉన్న వెరిటస్ వర్చస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో మంగళవారం రోజు డీఎస్సీ పరీక్ష రాయడానికి వచ్చిన ఒక వికలాంగుడు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతుంది గమనించిన అక్కడే విధి నిర్వహణలో ఉన్న త్రీ టౌన్ కానిస్టేబుల్ ఆసిఫ్, వెంటనే అతని వద్దకు వెళ్లి భుజంపై ఎక్కించుకొని పైకి తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రం వద్ద దించినాడు. పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు మరియు అధ్యాపకులు అసిఫ్, కానిస్టేబుల్ ను అభినందించారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేసే కుట్రను మానుకోవాలి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్ల హక్కుల కోసం ఛలో హైదరాబాద్



కార్యక్రామానికివెళ్లనివ్వకుండా మంగళవారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సిపిఎం పార్టీసిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రేస్కు సిగ్గుచేటు అని, అక్రమఅరెస్టులు చేయకుండా ఆశా వర్కర్ల సమస్యలను సామరస్యంగా పరిష్కారించాలని కోరారు.

# మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం

బంగారు భవిష్యత్తుకు బాటలువేద్ధాం పోస్టర్ ఆవిష్కరణ



అక్షర విజేత సిద్దిపేటయూ ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలోపోస్టర్ ను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి , సిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి , మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, జిల్లా నాయకులు వినయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

అక్షరవిజేత కోదాడకోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం కొరకు దాత కొల్లు. వీరయ్య, పద్మావతి వారి కుమారుడు సీతారామయ్య, దేవి మానసలతో పాటు నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

అక్షర విజేత సిద్దిపేటవిజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పార్టీ అని , పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రోజు రైతులకు లక్షా యాభై వేల రూపాయలు రుణమాఫీ చేసిన కార్యక్రమం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఆగస్ట్ 15 తారీకు లోపు పూర్తిగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం కాయమని అన్నారు. హరీశరావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య , మార్క సతీష్ , ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్




,అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ రూరల్ మండల అధ్యక్షులు నరహరి , కొదాడి రమేష్ , పుట్ల యోసేపు, రాజేష్ , కుంచెం రవి మరియూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి విడతలో 27955 కుటుంబాలకు రుణమాఫీ

అక్షర విజేత సిద్దిపేట జిల్లాలో 0 నుండి 1 లక్ష 50 పేల రూపాయల లోపు రైతు కుటుంబాలకు మంగళవారం రోజు రైతు రుణమాఫీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రూపాయల లోపు రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 0 నుండి 1 లక్ష 50 వేల రూపాయల వరకు పంట రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రొజెక్టర్ ద్వారా ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు మరియు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలో 0 నుండి 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఋణం గల రైతు కుటుంబాలు పొందిన రైతు రుణమాఫీ చెక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 279 కోట్ల 33 లక్షల 31968 రైతు రుణమాఫీని 27955 రైతు కుటుంబాలకు చేయడం జరిగిందని లక్ష రూపాయల లోపు ఋణ మాఫీ చేసినట్టే ఈ సారి కూడా రైతులకు బ్యాంకుల నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ రుణమాఫీ నిధులను బ్యాంకులనుండి తీసుకోవచ్చని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ సాఫీగా జరిగింది



ఇప్పటికే బ్యాంకర్లకు మరియు వ్యవసాయ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఏమైనా సమస్య వస్తే పరిష్కరించాడానికి వ్యవసాయ క్లస్టర్ స్థాయి నుండి ఏఇఓ, మండల వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ లు మరియు జిల్లా వ్యవసాయ అధికారి అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని రైతులకు చూసించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రభాకర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరి, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డ్యామ్ మైసమ్మ పండుగలో పాల్గొన్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోచయ్య

అక్షర విజేత,నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా ఖేడ్ ప్రాంతంలోని కాల్హేర్ మండలంలోని బిబి పేట్ గ్రామంలోని డ్యామ్ మైసమ్మ బోనాల పండుగ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోచ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోచయ్య మాట్లాడుతూ.,. సంవత్సరానికి ఒకసారి డ్యామ్ మైసమ్మ పండుగ గ్రామ పెద్దలు మహిళలు చిన్నా పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకుంటామన్నారు. గ్రామంలో డ్యామ్ మైసమ్మ ఆశీస్సులతో గ్రామం మొత్తం చల్లగా ఉండాలని పాడి పంటలతో గ్రామంలోని ప్రజలంతా సుఖంగా ఉండాలని మేకపోతులు, కోళ్లతో అమ్మవారికి బలిదానం చేస్తూ అక్కడనే వంటావార్పు చేసుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డ్యామ్ మైసమ్మ అందరికీ చల్లగా చూడాలని ప్రతి ఇంటిలో మహిళలు ఇల్లును శుభ్రం చేసుకొని పవిత్రంగా డ్యామ్ మైసమ్మ కు కుటుంబాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకొంటారు. ఈ పండుగ ప్రజలందరూ పార్టీలకతీతంగా శాంతియుత వాతావరణంలో అందరూ ఒకరినొకరు పలకరించుకుంటూ అమ్మవారి దీవెన పొందుతారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అందరు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమం.

అక్షర విజేత,నారాయణఖేడ్: మండలంలో ర్యాకాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్ గదులలో కొందరు ఆకతాయిలు మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పాఠశాల తరగతి గదులను చెత్తాచెదారంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా తయారుచేసిన దుస్థితిని గ్రామ విద్యావంతులు నాయకులు విద్యార్థుల. తల్లిదండ్రులు గుజ్జప్ప మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ గుజ్జప్ప మచ్చేందర్ దృష్టికి తీసుకురాగా వారు నేడు అక్కడ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తరగతి గదులను శుభ్రం చేయించారు అనంతరం గ్రామ కూడలి నుండి పాఠశాల వరకు గల రోడ్డు ఘతుకులతో ఉండగా రోడ్డు మరమతులు చేయించినారు. అదేవిధంగా ఉపయోగానికి నోచుకోలేకున్నా పాఠశాల గ్రౌండును జెసిబి తో చదును చేయించి విద్యార్థులకు ఆడుకునే సౌలభ్యని చేకూర్చిన వారు వారి పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికిన విద్యార్థిని విద్యార్థులు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మచ్చేందర్ గారు మాట్లాడుతూ మంచి లక్ష్యాలను పెట్టుకుని ఎదగాలని అన్నారు.తదుపరి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చరించినారు.అనంతరం మచ్చేందర్ సన్మానించి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,%ూవీజ% మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,మాజీ సర్పంచ్ అంజయ్య, %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు అనంతసాగర్ ఖాజామియ,మాజీ విద్య కమిటీ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్, %ూ+ఎవీ% గోపాల్,%దీ=ూ% గ్రామ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్, పండరి, విట్టల్, నర్సింలు,సాయిలు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక

# పట్టణంలోని ప్రభుత్వ భూమిని కాపాడండి

అక్షర విజేత నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డుకు గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ సంపద భూమిని కాపాడాలని దళిత ప్రజా సంఘాల నాయకులు కల్లపల్లి ప్రణయదీప్, గుంటి వీర ప్రకాష్ లతో నాయకులందరూ నర్సంపేట ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మార్వో తో చర్చలు జరిపిన దళిత ప్రజాసంఘాల నాయకులు సర్వేనెంబర్ 121 కి సంబంధించిన పూర్తి వివరాలు అందించడం జరిగిని అన్ని విషయాలు పరిశీలించిన ఎమ్మార్వో సర్వేనెంబర్ 121 లోకి ప్రైవేటు వ్యక్తులు ఎవరు వచ్చినా ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని, ఇట్టి విషయం ఆర్డీవో మరియు కలెక్టర్ దృష్టిలో ఉన్నందున త్వరలో ఏడీ తో మాట్లాడి హద్దులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కొద్ది మంది ప్రైవేటు వ్యక్తులు 129 సర్వేనెంబర్ భూమిలో కట్టడాలకు పరిమిషన్ తీసుకొచ్చి 121 సర్వేనెంబర్ భూమిని చూపిస్తున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వ పరంగా ఎలాంటి పొరపాటు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు, 2010 నుండి 20 24 వరకు సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిపై దళిత



సంఘాల నాయకులు చేసిన పోరాటాన్ని ఎమ్మార్వో కి వివరించామనిఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూమిని తప్పకుండా కాపాడుతామని నాయకులకు హామీ ఇచ్చారు.కొద్ది మంది ప్రైవేట్ వ్యక్తులు దళిత సంఘాల నాయకుల మధ్యన విభేదాలు సృష్టిస్తూ భూ పోరాటాన్ని నీరు కార్చడానికి చూస్తున్నారని దళిత ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో స్వామి, మాదాసి రవి, ఇమ్మడి లల్లి, ఇసాక్, కుమ్మరి కుంట్ల శ్రీకాంత్, సిద్ధు, పాల్గొన్నారు,

# సమాజంలో ఎలాంటి అసమానతలు లేవు

అందరూ సోదర భావంతో మెలగాలి
పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా
మాజీ ఎంపీపీ చిలక రవీందర్

అక్షర విజేత చొప్పదండి: చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో అంబేద్కర్ భవనంలో రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక అధికారి ఏ.ఎస్.ఓ రాజా అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం జరిపారు కార్యక్రమంలో మొదట యం పి డి ఓ వేణు గోపాల్ రావు మాట్లాడుతూ మన మండలంలో ఎలాంటి కులమత భేదాలు కానీ అసమానతలు లేవని చెప్పారు. తాజా మాజీ ఎంపీపీ చిలుక రవిందర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో దళితులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగిననాడు ఎలాంటి అసమానతలుండవు శుచి శుభ్రతతో సమాజంలో మెదగాలని దళిత సోదరులకు సంబంధించిన వ్యవసాయ, వ్యవసాయేతర మరియు నివాస స్థలాలకు సంబందించిన పలు భూ సమస్యలు నా దృష్టిలో ఉన్నవి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే ప్రభుత్వ భూములపై పూర్తి యాజమాన్యపు హక్కులను కల్పించబోతుంది ,కావున అప్పటి వరకు కాస్త ఓపికతో వుండాలని సూచించారు. సమాజంలో ఎలాంటి అసమానతలు




లేని మన మండలంలో అందరం సోదర భావంతో మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ ,గ్రామ కార్యదర్శి భవాని , అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏ డబ్ల్యు ఎం మండల సంఘం అంబేద్కర్ అధ్యక్షులు కాదారి గంగరాజు, అంబేద్కర్ సంఘం నాయకులు జంగం రాజ్ కుమార్, కొండాయ్యి అనిల్, కుడిదెల రాజేష్ , అరుణ్, వీఆర్ఏ జలంధర్, బీసీ సంఘాల ప్రధాన కార్యదర్శి బాబన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ఏవో భద్రపకి వినతి

అక్షర విజేత గద్వాల టౌన్: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిజెపి ఓ బి సిమోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లోని హామీలను అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో భద్రప్ప కి వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు మరియు బిజెపి నాయకులు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము, ముఖ్యమంత్రి ద్వారా ఎటువంటి స్పందన లేకపోవడం, అంతేకాకుండా 2.96 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించడం, రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్నటువంటి బీసీలను మోసం చేయడమే అవుతుంది. ఇట్టి విషయమై భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తరపున నిరసన తెలియజేస్తున్నామని అన్నారు..వెంటనే బడ్జెట్లో బీసీ డిక్లరేషన్ అమలుకు అవసరమైన 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేయాల్సిందిగా కోరారు..రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. కామారెడ్డిలో ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు.బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలునిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు.బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారని అన్నారు.సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది.ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని అన్నారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనిల్,మరియు డబ్బులేటి నరసింహ,బిజెపి నాయకులు కృష్ణం రాజు, రఘు గౌడ్, పాండు, కోట్ల విరేష్, మోహన్ రెడ్డి ,గాంజా సాయి,ఓం కార్ ,నరసింహ శెట్టి తదితరులు ఉన్నారు..



# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు



పెరుమండ్ల రవీందర్ గౌడ్,చొప్పదండి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నుకోబడ్డ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు పాకాల మల్లేశం గౌడ్,సంఘ డైరెక్టర్లు వడ్లకొండ కొమురయ్య గౌడ్, నారాయణ గౌడ్,కందుల మురళి గౌడ్, వీరేశం గౌడ్,వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల మోహన్ గౌడ్ పెరుమాండ్ల శేఖర్ గౌడ్ మరియు యూత్ సభ్యులు పాకాల మహేష్ గౌడ్,రవి గౌడ్,పల్లె మహేష్ గౌడ్ ,పి.మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# గద్వాల్ జిల్లా కేంద్రంలో పోలీసుల అత్యుత్సాహం



అక్షర విజేత గద్వాల్ టౌన్: గద్వాల్ లో ఏ సంఘం కార్యక్రమం జరుపుకుంటుందో తెలియకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటు ఎటువంటి పిలుపులు లేకున్నా ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఎలాంటి కార్యక్రమాలకు పిలుపు లేకున్నా ముందస్తుగా అరెస్టులు చేసి ఉద్యమకారులను అణిచివేస్తున్నారు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పోలీసులు ఉద్యమకారులను అడుగడుగున ప్రజల వైపు ప్రశ్నించే నాయకులను అణిచివేయడానికి ముందస్తుల అరెస్ట్ పేరుతో అర్ధరాత్రి ఇంటికి వచ్చి అరెస్టు చేయడం జరుగుతుంది ఇలాంటి కార్యక్రమాలు లేకుండా ఉద్యమకారులను అరెస్టు చేయడం తగదని దీన్ని తీవ్రంగా ఖండించిన ఐ ఎస్ టి యు జిల్లా కోశాధికారి జమ్మిచెడు కార్తీక్ బీచుపల్లి

# జన్మదిన వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

అక్షర విజేత, నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండలం శికర్ ఖానా గ్రామానికి చెందిన సోంనాథ్ గారి కుమారుడి జన్మదిన వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ గారు పాల్గొని కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్ సెల్ అధ్యక్షులు సాయిలు, నారాయణఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్, శివ కుమార్ , విట్టల్ రెడ్డి,కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ద్విచక్ర వాహన దారుడిపై దాడి

**సంఘటనలో స్పందించిన వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్**




**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**దాడి సంఘటనకు సంబంధించిన వార్తలకు స్పందించిన ఎస్పీ గిరిధర్ పానగల్ ఎస్సై కళ్యాణ్ రావు ను పోలీస్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేసిన వనపర్తి జిల్లా ఎస్పీ..సిసిఏ రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తించిన ఎస్సైని పూర్తి విచారణ చేయాలని ఆదేశించిన మల్టీజోన్- 2 ఐజి.విచారణ అనంతరం శాఖమైన చర్యలు తీసుకుంటామన్న జిల్లా ఎస్పీ గిరిధర్

## పదవి విరమణ అభినందన సభ లో పాల్గొన పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



**అక్షర విజేత, నారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజికవర్గం పెద్ద శంకరం పేట్ మండల్ మల్కాపూర్ గ్రామానికి చెందిన సుభాష్ టీచర్ ఈరోజు పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని శాలువాతో సన్మానిచి శుభాకాంక్షలు తెలిపరు ఈ కార్యక్రమం లో బీసీ సెల్ ప్రధానకార్యదర్శి జనార్దన్,పెద్ద శంకరం పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, పెద్ద శంకరం పేట్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి, మాజీ డైరెక్టర్ సత్యం ,జహంగీర్, మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి,ఫరూక్ తదితరులు కలరు

## భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళి



**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన బోయ సాలప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాంతి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు టిఆర్ఎస్ నాయకుడు హనుమంతు ఈ కార్యక్రమంలో మోనేష్,తిరుమలేష్,ప్రహ్లాద్, జంగలప్ప, కామేష్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

### ఘనంగా సింగరేణి సీఎండి జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం**తెలంగాణా కు మణిహారం సింగరేణి కాలరీస్ కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి పురోభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్న బలరాం నాయక్ జన్మదిన వేడుకలు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. సిఎండి కోసం కార్మిక సంఘాలు కార్యక్రమం నిర్వహించటం ప్రత్యేకత ను చాటుకుంది. సిఎండి బలరాం నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు కార్మిక సంఘాలు, రాజకీయ ప్రతినిధుల సమక్షం లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## నాచినపల్లి గ్రామంలోసైడ్ కాల్వలను పునరుద్దించాలి

**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్**

**అక్షర విజేత దుగ్గొం**డినాచినపల్లి గ్రామంలో సైడ్ కాలువలను తీయించి వర్షపు నీటిని సఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలి.సమాచార హక్కు చట్టంపరిరక్షణ కమిటీ మండలఅధ్యక్షుడు గూడెపు అమరేందర్నాచినపల్లి గ్రామంలో. సందర్శించి సందర్భంగా మినీ బ్యాంకు ముందు ఉన్న రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలను పూడ్చి వేశారు. వర్షం పడితే రోడ్లమీద నీరు నిలుస్తున్నది దీంతో బాటసారిలకు వాహనాలకు ఇబ్బంది అవుతుందని అన్నారుసైడు కాలువలను మరమ్మతులు చేయించాలని వర్షాకాలం కావడంతో గ్రామంలో చాలా చోట నీళ్లు నిలుస్తున్నాయి అవి సాఫీగా పోయే విధంగా చేపట్టాలిబీజింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేస్తూ మీరు నిలవకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నామిండ్ల రమేష్ ఉపాధ్యక్షుడు శివ కార్యదర్శి ధార కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు,



## ప్రణాళికబద్ధంగా 2వ విడత రైతు రుణమాఫీ పథకం అమలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన 2వ విడత రుణమాఫీ పథకాన్ని జిల్లాలు ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ శాసనమండలి ప్రాంగణం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులతో కలిసి 2వ విడత రైతు రుణమాఫీ పథకం నిధులను వర్చువల్ విధానం ద్వారా విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి లతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ విడతలో 1 లక్ష రూపాయల నుండి 1.50 లక్షల రూపాయల వరకు రుణం మాఫీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాలో 2వ విడత రైతు రుణమాఫీ పథకంలో 14 వేల 623 మంది రైతులకు 153 కోట్ల 34 లక్షల 94 వేల 379 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ నిధులను ఏక మొత్తంలో రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి బ్యాంకులలో రద్దీ లేకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో అధిక మొత్తంలో రైతులు ఖాతాలు కలిగి ఉన్నారని ఈ క్రమంలో అధికారులు



ప్రణాళికాబద్ధంగా నగదు చెల్లింపులు చేయాలని తెలిపారు రైతులు ఏదైనా సమాచారం కొరకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చని ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినట్లయితే మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో పరిశీలించుకోవాలని తెలిపారు బ్యాంకు అధికారులు సిబ్బంది రైతుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని, 2వ విడత రుణమాఫీ పథకాన్ని నిర్ణీత సమయంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం 153 కోట్ల రూపాయల రుణమాఫీ చెక్కును అధికారులతో కలిసి ఆవిష్కరించి 5 మంది రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారుఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులు రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలకు సన్మానం కార్యక్రమం

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో ఉప్పేర్ గ్రామం జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో బదిలీలను మరియు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని లకు సన్మానం కార్యక్రమం ఘనంగా జరిగింది వాళ్లు గత పది సంవత్సరాలు గా స్కూల్లో సేవలు అందించినారు వాళ్ల సేవలను స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులతో వాళ్లు చదువుకున్న గురువులను మర్చిపోకుండా ఎప్పుడు చదువుపై పిల్లలకు ప్రతిక్షణం పిల్లలపై శ్రద్ధ పెట్టి చదువు చెప్పారు గురువులకు సన్మానం చేయడం జరిగింది అలాగే స్కూలుకు ఎప్పుడు వారు సొంత పని కన్న పిల్లలపై చదువుపై ఎప్పుడూ శ్రద్ధ పెట్టేవారు ఉపాధ్యాయులు కూడా ప్రతిరోజు స్కూల్ కి రావడం చదువు చెప్పడం అలాగే ప్రతిక్షణం పిల్లలపై శ్రద్ధ పెట్టడం మంచిగా విద్య బోధన చేయడం పిల్లల్ని తప్పు దారి వెళ్లకుండా చూసేవారు స్కూల్లో ఏ ప్రోగ్రాం జరిగిన అందరూ ఉపాధ్యాయులు కలిసి చేసేవారు పిల్లలకు నిత్యం ఫోన్లు చేసి వాళ్ల తల్లిదండ్రులకు పిల్లలు చదువుతున్నారా లేదా ఇంటిదగ్గర అని అడిగే వాళ్ళు పిల్లలు కూడా గురువుల మాట విని మంచిగా చదివేవారు గురువులు స్కూల్ నుండి వెళ్లిపోతున్న అందుకు బాధగా ఉందని స్కూల్ ని వదిలి వెళ్ళొద్దని బాధపడ్డరూ ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్మాస్టర్ మరియు ఇతర ఉపాధ్యాయులు అడ్వకేట్ ఆది మల్లారెడ్డి గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది




## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా శ్రీనివాస్

**అక్షర విజేత నర్సంపేట**వరంగల్ జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా మాదారపు శ్రీనివాస్ ను ఎన్నిక చేసినట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పత్రిక విలేకరిగా పనిచేస్తూ తనదైన శైలిలో వార్తలను వ్రాస్తూ సమాజం యొక్క లోటుపాట్లను తెలిసిన వ్యక్తిగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా లో తనదైన ప్రతిభను కనబడుస్తారని



నమ్మకంతో మాదారపు శ్రీనివాసును ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన మాదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఇంతటి బాధ్యతను అప్పగించిన జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధులకు మరియు రాష్ట్ర, జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్షర విజేత

# మురికి నీటితో నిండి ఉన్న మోరీలు

పట్టించుకోని అధికారులు స్పెషల్ ఆఫీసర్లు

అక్షర విజేత కొండపాక కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జయశంకర్ నగర్ కాలనీలో ని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మోరీలలోని చెత్తా చెదారంతో నిండిన మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన వస్తుంది. చాలా దోమలు కూడా ఉన్నాయి.దోమల వలన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పైగా వర్షాకాలం, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి.గత రెండు నెలల నుంచి చెబుతున్నా కూడా సెక్రెటరీ సర్పంచుల పాలన పోయి స్పెషల్ ఆఫీసర్లు వచ్చినా కూడా పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరెత్తినట్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది చెప్పింది వింటున్నారు. జయశంకర్ నగర్ కాలనీలోని వీధిలైట్లు లేక రెండు నెలలు అవుతున్న ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు సీసీ కెమెరాలు లేవు గతవారం రోజుల క్రింద కాలనీలో ఇండ్లలో దొంగలు పడ్డా కూడా వీధిలైట్లు సీసీ కెమెరాలు ఫుటేజీ గురించి పట్టించుకునే అధికారులే లేరు. కాలనీలోని వాసులు చాలా భయభ్రాంతులకు గురవుతున్నారు. అని కాలనీ ప్రజలు తమ బాధను వెల్లబోసుకున్నారు .ఈ విషయంపై అధికారులు ఎలాంటిచర్యలు తీసుకుంటారు అని వేచి చూడాల్సి ఉంది



## పోలీసులకు అడ్డంగా దొరికాడు...

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కుమ్రాం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ., డివి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ నిషేధిత అప్లికేషన్ ను ఉపయోగించి మొబైల్ లో యూట్యూబ్ లో వీడియోస్ ను అప్లోడ్ చేస్తూ ఆన్లైన్ గేమ్ ఆడుతున్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం కాగాజ్ నగర్ టౌన్ లోని ద్వారక నాగర్ కాలని లో నివాసం ఉండే కత్తెరపాకా సృజన్ తండ్రి/ శంకర్ ను పట్టుకొని అతని దగ్గర ఉన్న మొబైల్ లో తనికి చేయగా ప్రభుత్వ నిషేధిత అప్లికేషన్ లో మట్కా ఆన్లైన్ గేమ్ ను గుర్తించి అతనిని పట్టుకొని అతని మొబైల్ ఫోన్ ను అతని వద్ద లభించిన 5000 రూపాయలను కాగజ్ నగర్ పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ తెలియజేశారుఎవరైనా మట్కా ఆన్లైన్ గేమ్ ను ఆడుతూ యువత వారీ భవిషత్తు ను నాశనం చేసుకోకుండా ఉండాలి అని ఎవరుఐన ఆడుతునట్లు సమాచారం ఉంటే తమకు కాల్ చేసి వారి యొక్క వివరాలను తెలియజేయాలని అట్టి సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచాభాడుతాయి తెలియజేశారు ఈ టాస్క్ లో పాల్గొన్న వారి టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ ఎస్ ఐ వెంకటేష్ పి .సి లు మధు రమేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు




# చలో హైదరాబాద్ కు తరలినపంచాయతీ కార్మికులు

అక్షర విజేత కొండపాకగ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కొండపాక మండలం నుంచి మంగళవారం తరలివెళ్లారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని శాంతి యుతంగా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని, మా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా ధర్నా జరుపుకుందాం అంటే ప్రభుత్వము అరెస్టులు చేయడం తగదన్నారు .వెంటనే అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్, నాయకులు గొడుగు నారాయణ ఉన్నారు.



# మందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

కార్మికులను అరెస్టు చేయడం హేమమైన చర్య

కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

అమ్ముల బాల్ నరసయ్య

అక్షర విజేత కొండపాకగ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను ఎక్కడికి అక్కడ ముందస్తు,అక్రమ అరెస్టులు చేయడం తగదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ఖండించారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పనులను గుర్తించైనా వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.గ్రామాలు గాని ప్రభుత్వం గాని నిలకడగా ఉంటాయని,లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని మండిపడ్డారు. కరోనాకాలంలో వారి ప్రాణాలను అరచేతుల పెట్టుకొని గ్రామాలను శుభ్రపరుస్తూ ప్రజలకు కరోనా రాకుండా కాపాడారని గుర్తు చేశారు.కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి కార్మికుల ప్రాణాలను తీస్తున్నారని అన్నారు.అయినా కార్మికులకు ఎలాంటి బీమా సౌకర్యం ఇవ్వకుండా ఆరోగ్య భీమా వర్తింప చేయకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు.వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మికులతో ప్రజలను మమేకం చేసి సమ్మె, పోరాటాలకు పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



### నంత పద్మనాభ స్వామి ని దర్శించుకున్న బ్రహ్మశ్రీ చాగంటి

వికారాబాద్అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని ఈరోజు ఉదయం ప్రముఖ పురాణ ప్రవక్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించు కున్నారు.ఆలయ మర్యాదలతో చాగంటి కి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించనైనది. స్వామి స్థల పురాణం , ఆలయ విశిష్ట గురించి అర్చకులు వివరించారు.ఇంత మహత్యం గల ఆలయ దర్శన భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని చాగంటి తెలిపారు. ఇంతటి ఆలయ చరిత్ర గురించి తన పురాణ.. ప్రవచనాల ద్వారా అనంతగిరి ఆలయం గురించి భక్తులకు వివరిస్తానని చాగంటి తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త . పద్మనాభం, చాగంటి కి స్వామి వారి శేషవస్త్రం,స్వామి చిత్రపటం ద్వారా సన్మానించారు.

## అదుపుతప్పిన బైక్

ముగ్గురికి గాయాలు



అక్షర విజేత కొండపాకబైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన దుద్దేడ శివారులో సోమవారం రాత్రి 11 గంటలకు జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ధర్మారం మండలం రాజంపల్లి గ్రామం నుంచి ముగ్గురు స్నేహితులు సమాన్ 30, లక్ష్మన్ 24,క్రాంతి 25 ముగ్గురు కలసి హైదరాబాద్ వెళ్తుండగా దుద్దెడ మూలమలుపు వద్ద వీరి బైక్ అతివేగం తో అదుప్పి కింద పడిపోయింది.దాంతో సమాన్ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి.మరో ఇద్దరికి స్వల్ప గాయలయ్యాయి.ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ ఘటన ప్రాంతానికి వెళ్ళి గాయపడిన వారికి అవసరమైన ప్రాథమిక చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారుల పాత్రకీలకం




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమరం భీం రెబ్బెన మండల తహసీల్దార్ రామ్మోహన్ రావును గోలేటి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మార్వోను శాలువతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో లావుడ్య పల్లాస్ దుర్గం రవీందర్ జిల్లాల స్వామి రహీం పుదరి సాయి పర్వతి సాయి బాలు నాయక్ పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల

లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణమాఫీ

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నందు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ (రైతు నేస్తం) నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండవ విడత రుణమాఫీ డబ్బులు (లక్ష యాభై వేల రూపాయల వరకు) రైతుల లోన్ ఖాతాలకు జమచేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి,వైస్ చైర్మన్ మ్యాక లక్ష్మణ్, లక్ష్మారెడ్డి,బతిని శ్రీనివాస్ గౌడ్,అల్లూరి రాజేశ్వర రెడ్డి, ఆగంతం వంశీ,జగదీశ్వర్ తదితరులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య, మంజుల మరియు శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## కేజీబీవీ లో ఎంపీడీవో స్వాతి తనిఖీలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాస్టల్ ను ఎంపీడీవో స్వాతి మంగళవారం తనిఖీ చేశారు.కేజీబీవీ లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించి,హాస్టల్ పరిసరాలను వంట గదులను వంట సరుకుల నిల్వలను,డార్మెటరీ రూమ్స్ పరిశీలించి,విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయని అడుగి తెలుసుకున్నారు.విద్యార్థులు తినే ఆహారాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.వంట గదిలో ఆహార సరుకులు కూరగాయల నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని,శానిటైజేషన్ చేస్తూ పరిసరాలను పరిశుభ్రమించుకోవాలని సీజనల్ వ్యాధులు జ్వరాలు రాకుండా ఉండేందుకు తగు సూచనలు చేశారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని ఎలాంటి పొరపాట్లు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## బదిలీ ఉపాధ్యాయుల స్థానం వెంటనే భర్తీ చేయాలి.

### టీఎస్ యుటిఎఫ్ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్,



**అక్షర విజేత తల్లాడ**:బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో విద్య వాలంటీర్లు నియమించి వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యుటిఎఫ్ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కొడవటిమెట్ట, మల్లారం, మైసూర్ తండా మొదలగు పాఠశాలలో క్యాంపెనింగ్ నిర్వహించి సభ్యత్వ నమోదు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే వారి స్థానంలో విద్య వాలంటరీలను నియమించి ఉపాధ్యాయులను షరతులు లేకుండా వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్, సీనియర్ ఉపాధ్యాయులు లాల్ సయ్యద్, ఉపాధ్యక్షులు ప్రగతి కుమారి, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వరద బాధితరైతులకి నష్ట పరిహారం ఇవ్వాలి

## ఉపాధిపెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**అక్షర విజేత బూర్గంపాడు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపాడు మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయంలో ఎస్.కె అబిదా అధ్యక్షుతన జరిగిన సమావేశంలో. జిల్లాఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఇటీవల కురిసిన వర్షాలకు రెండు సార్లు వచ్చిన గోదావరి వల్ల లోతట్టు ప్రాంతం ముంపు గ్రామాలకు గోదావరి నీళ్లు ఇళ్లల్లోకి రావటం వల్ల ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబాలకి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలి ఇవ్వాలని డిమాండ్ అదేవిధంగా గోదావరి వరదలకు రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని మోతే గ్రామం సారపాక నాగినేని ప్రోల్ రెడ్డిపాలెం బూర్గంపాడు సంజీవరెడ్డి పాలెం సోంపల్లి ఈ ప్రాంతం రైతుల పొలాలు గోదావరిలో మునిగాయి అని. పత్తి వరి నారు వరి నాట్లు పెసర ఇతర వాణిజ్య పంటలు గోదావరి వరదలకు నీటిలో మునిగిపోయాయి. ఈ రైతులకు ప్రభుత్వం అధికారులు వరద పట్టిన భూములను సర్వే చేసి వారికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భయ్యా రాము. కమటం మరియమ్మ.కుంజ




రాంబాబు. పాండయ్య జీవన్ పాలక రామా దేవి. శ్రీరాములు రావులమ్మ తిరపతమ్మ తదితరులు పాల్గొన్నారు,

# యువత మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలి.

### కరీంనగర్ ఏసీపీ జి. నరేందర్

**అక్షర విజేత,కరీంనగర్:**గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని కరీంనగర్ ఏసీపీ జి. నరేందర్ అన్నారు. మంగళవారం రోజున ఏసీపీ కార్యాలయంలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు




చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని అన్నారు. గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఛలో డిల్లీ

### కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు

**అక్షర విజేత,మానకొండూరు:**జాతీయ మాల మహానాడు ఆగస్టు 7,8,9 వ తేదీల్లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య తెలిపారు. తిమ్మాపూర్ మండలం, మన్నెంపల్లి గ్రామంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రాలు ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తో పాటు జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నాట్లు తెలిపారు. కావున ఈ దీక్షలలో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు, దళిత గిరిజన బహుజన సంఘాలు మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర మాల సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, ముద్దమల్ల లక్ష్మి, స్వరూప గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శి బూడిద రమేష్, య, అంజయ్య మరియు నిరేటి మొగిలి, బోగం వెంకటి, యశోధ నర్సింగ్, తమ్మల రమేష్, యశోధా భూమయ్య, యశోద మహేష్, మారెళ్ల కొమురయ్య బూడిద వేంకటి ,వేముల దేవేందర్, దూస కొండయ్య బూడిద శ్రీనివాస్, బూడిద కొమురయ్య, వేముల అనిల్, మేడి హరీష్, బూడిద పోచయ్య, యసోద చంద్రయ్య, బూడిద రాజు, యశోదా బాలయ్య, వేముల సంపత్, చింతల విమల, బొగం చంద్రయ్య, మేడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి రవాణా కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

### 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష, ఒక్కొక్కరికి 2 లక్షల జరిమానా

### జిల్లా జడ్జి పి.చంద్రశేఖర ప్రసాద్

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ (ఎస్సీ/బీసీ) కాలనీ రోడ్డు పై అప్పటి ఎస్.ఐ భద్రునాయక్ సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ నిర్వహిస్తుండగా లింగాల రోడ్డు నుండి వస్తున్న ట్రాక్టర్ ను ఆపి తనిఖీ నిర్వహిస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ మరియు పక్కన కూర్చునా వ్యక్తి పారిపోటానికి ప్రయత్నించిగా వారిని పట్టుకొని ట్రాక్టర్ తనిఖీ చేయగా వెనుక భాగంలో 150 గంజాయి ప్యాకెట్స్ (300 కేజీ-విలువ సుమారు 30 లక్షలు) లభించడం జరిగింది.నిందితుల వివరాలు.1) బానోత్ కిరణ్ కుమార్ %డ% దేవా, తండ్రి కిషన్ గ్రామం తండా ధర్మారం.2)బదావత్ సూర్య, తండ్రి లక్పత్తి గ్రామం భద్రాద్రి కొత్తగూడెం వీరికి యు/సెక్షన్ 8(సి) (ఆర్/డబ్ల్యూ) 20 (ఎన్ డి పి ఎస్) యాక్ట్ ప్రకారం మంగళవారం మహబూబాబాద్ జిల్లా జెడ్జి పి. చంద్రశేఖర ప్రసాద్ ఇద్దరికీ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష మరియు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.ఇట్టి కన్వీక్షన్ రావడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్) అభినందించారు.



అక్షర విజేత

# కొండగట్టు దేవస్థాన భూముల సర్వే



అక్షర విజేత మల్యాల కొండగట్టుతెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టుదేవస్థానానికి సంబంధించిన భూములను జిల్లా కలెక్టర్సత్య ప్రసాద్ ఆదేశాలతో మంగళవారం సంబంధిత సిబ్బంది ఆలయ అధికారులు డీజీపీఎస్ ద్వారా సర్వే ప్రారంభించారు.త్వరలోనె సర్వే పూర్తి చేసి వివరాలను కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.

# సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం.

అక్షర విజేత తల్లాడ:తల్లాడ పట్టణంలో మంగళవారం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతందానికి రెండు విడత రైతు రుణమాఫీ 1,50,000 నేరుగా రైతుల ఖాతాలో జమ చేసినందుకు గాను ముఖ్యమంత్రికి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ కి నియోజకవర్గం రైతులందరి తరపున మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుజ్జర్లపూడి చింటూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తూము రంగమ్మకి నివాళి.

అక్షర విజేత తల్లాడ:తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో



తూము రంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్.ఈ కార్యక్రమంలో గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు, తూము శ్రీనివాస రావు (మాజీ సర్పంచ్ నూతనకల్.) కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్, దుక్కిదేవర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

– బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్,(మర్కుక్)సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల నూతన తాహసిల్దార్ ఆరిఫాను బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్,మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేస్తూ,శాలువాతో సత్కరించరు.



# 42 ఏళ్లుగా నమ్ముకున్న పార్టీ సిద్ధాంతాలు నైతిక విలువల కోసం జీవితాన్ని త్యాగం చేసిన పసుపుపచ్చ దళపతి మానక ప్రవీణ్ కుమార్

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి42 సంవత్సరాలుగా ఉత్తర తెలంగాణలోని తనదైన ముద్ర వేసుకొని నిలబడ్డ స్వార్థం లేని ఏకైక నాయకుడు అతడు పసుపు పార్టీ తో వీడని అనుబంధం ఇద్దరు ముఖ్యమంత్రులతో కలసి సుదీర్ఘ ప్రయాణం. కోరుట్ల నియోజకవర్గంలో టిడిపి అంటే మానుక ప్రవీణ్ మానుక ప్రవీణ్ అంటే టిడిపి అనే విధంగా అనేక ఆటుపోట్లకి ఎదుర్కొని నిలబడ్డ ఏకైక వ్యక్తి మానుక ప్రవీణ్ అని చెప్పడంలో సంకోసించే వారే లేరు. 1982 సంవత్సరంలో సాధారణ కార్యకర్తగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించిన ఆయన యువత అధ్యక్షునిగా నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక బాధ్యతలు నిర్వర్తిస్తూ అధిక మార్లు కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఏకైక వ్యక్తి మానుక ప్రవీణ్ కుమార్ అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదవ సభ్యునిగా టిడిపి సభ్యత్వం తీసుకోవడం నాడు ఎత్తిన జెండా నేటి వరకు పార్టీలు మారిన ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడ్డ వ్యక్తి కోరుట్ల పట్టణానికి చెందిన మచ్చలేని గొప్ప నాయకుడు మానుక ప్రవీణ్ కుమార్ అని ఇతర పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ప్రశంశలు గుప్పిస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కర్షకులు శ్రామికులు కష్టాల్లో ఉండడం చూసి చలించిపోయి వారి కష్టాల్లో పాలుపంచుకొని వారికి ఒక కుటుంబ పెద్దవలే కొండంత ధైర్యాన్నిచ్చి కొన్ని సందర్భాలలో పార్టీతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ సిద్ధాంతాలను సైతం గౌరవిస్తూ పేద సామాన్య మధ్య తరగతి ప్రజలలో చక్కని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. నాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ద్వారా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నత నాయకత్వ లక్షణ విలువలతో నాటి నుండి నేటి వరకు అనేక ఒడిదుడులను ఎదుర్కొని ఎలాంటి లాభాపేక్ష, స్వార్థం లేకుండా ఆయనతో పాటు తన కుటుంబ సభ్యులను కలుపుకొని పసుపుపచ్చ పార్టీ జెండాను మోస్తున్న మానుక ప్రవీణ్ కుమార్ కు సాటి మరొక్కరు లేరనడం లో సందేహమే లేదు. నాటి నందమూరి తారకరామారావు నారా చంద్రబాబు నాయుడు వారి పుట్టినరోజు పెళ్లిరోజు కార్యక్రమాలకు, వారు పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఇక్కడ కార్యక్రమాలు రూపొందించి పేదలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వ హాస్పిటల్ లో పాలు పనులు బ్రెడ్ అందజేసి నమ్మిన నాయకునికి తగిన శిష్యుడని నిరూపించుకున్నాడు.

నమ్మిన పార్టీ సిద్ధాంతాల కోసం కుటుంబంతో పాటు జీవితం అంకితం చేసిన పసుపు పచ్చ దళపతి ప్రవీణ్

గత 30, 40 సంవత్సరాల క్రితం ఎవరైనా స్వార్థం లేకుండా నచ్చిన నమ్మిన వ్యక్తి చెప్పిన మాటలు విని జీవితాలు ధారపోసుకోవడం విన్నాము చూసాము కానీ నేటి సమాజంలో ఎవరు ఎలాంటి సహాయం అడిగినా నాకేంటి లాభం అనుకునే ప్రస్తుత రోజుల్లో కూడా అతను గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు ఆర్థికంగా ఎన్ని అవాంతరాలు ఎదురైన తన కష్టార్జితమైన వ్యాపార ఆదాయాన్ని సైతం ఇప్పటి వరకు లెక్కచేయకుండా ఖర్చు చేస్తూ పార్టీ చూపించిన సిద్ధాంతాలను నైతిక విలువలను కాపాడుతుండడం నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు చాలా అరుదు. పార్టీ ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు రైతులకు వెన్నుదన్నుగా ఉండి అనేక ధర్నా రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించి రైతుల మనోభావాలు దెబ్బతినకుండా వారికి సంపూర్ణ ధైర్యాన్ని ఇచ్చి అండగా నిలబడ్డ వ్యక్తి ప్రవీణ్ కుమార్.



పార్టీ ఓటమిలో ఉన్నప్పుడు రాష్ట్ర నాయకులను సైతం ఆలోచించే విధంగా ప్రశ్నించి పార్టీకి వెన్నుదన్నుగా నిలబడ్డ వ్యక్తి ప్రవీణ్

పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా ఏదైనా చేయవచ్చని విషయం తెలిసిందే కానీ పార్టీ ఓటమిలో ఉన్నప్పుడు, నాయకులు నిరాశ ని స్పృహాలలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకులు విమర్శించే మాటలను దీటుగా ఎదుర్కొని పత్రికల ద్వారా ప్రజలను ఆలోచింపజేసే విధంగా ప్రకటనలు విడుదల చేసి నందమూరి తారక రామారావు నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులచే. అనేకమార్లు ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్నారు. పార్టీ ఓటమి చెందినప్పుడు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించినప్పుడు అన్ని తానై ఆయన వెంట నిలబడ్డ వ్యక్తి మానుక ప్రవీణ్ కుమార్ వ్యాపారాలను పక్కనపెట్టి కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా ఆ రోజుల్లో కార్యకర్తలను వెంటతింపుకోవాలంటే నిత్యం వేళల్లో ఖర్చు కు కూడా వెనకాడకుండా కేవలం పార్టీ నేర్పిన ఉత్తమ లక్షణాలు సిద్ధాంతాలు మననం చేసుకుంటూ అందరి నోటా ఔరా ,! అనిపించాడు.

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న మానుక ప్రవీణ్ కుమార్

నాటి నుండి నేటి వరకు చేసిన చేస్తున్న సేవలకు గుర్తింపుగా నారా చంద్రబాబు నాయుడు 2024 సంవత్సరంలో కూటమి నేతృత్వంలో ఏర్పడ్డ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మానక ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక పంపించారు. ఆయనకు నందమూరి కుటుంబంలో, నారావారి కుటుంబంలో విడదీయరాని అనుబంధం ఉందని పలువురు ఆయనతో కలిసి నడిచిన సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మానుక ప్రవీణ్ కుమార్ 42 సంవత్సరాల సుదీర్ఘ సీనియారిటీకి పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు దక్కేనా ?

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతను చేసిన సేవలకన్నా అతనితో కలిసి పనిచేసిన నాయకులు అన్ని రంగాల్లో లబ్ధి పొందారు ఆయన పార్టీలో చేరే సమయానికంటే కొంతమంది వచ్చిన ఆయన కంటే వెనుక వచ్చిన వారు ఆయనను రాజకీయ పరంగా వెనక్కు నెట్టి వారు పదవులు చేపట్టి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదని నానుడి సత్యాన్ని గ్రహించలేక మానుక ప్రవీణ్ ఏదో ఒక రోజు దైవ సంకల్పంతో నాకు అవకాశం వస్తుందని నిరీక్షిస్తూ తన జీవితాన్ని నమ్ముకున్న పార్టీ కోసం కుటుంబ ఆర్థిక పరిస్థితులను సైతం లెక్కచేయకుండా నమ్ముకున్న పార్టీ నమ్ముకున్న దైవం ఏదో ఒక రోజు ఏదో రూపంలో తనకు న్యాయం చేస్తుందనే దృఢ సంకల్పంతో ఎదురు చూస్తున్నాడు. ఆయనకు నమ్ముకున్న పార్టీ ఆయన దైవ సంకల్పం అనుకూలించి అన్ని విధాల మేలు చేకూరాలని ఆయన సన్నిహితులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దివ్యాంగుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

దివ్యాంగుల డిమాండ్స్ ను అమలుపరచాలి

ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిది దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగుల సేవా సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన




స్మిత్ సబర్వాల్ (ఐఏఎస్) పైన (హెచ్ ఆర్ సి) లో కేసు నమోదు చేయడం జరిగిందని దీనికి అనుకూలంగా దివ్యాంగుల సేవా సంఘం తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా సంఘం రాష్ట్ర సలహాదారుడు సమ్మెట వేణుగోపాల్ (అడ్వకేట్) మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు గెలిచేసిన వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేశారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప, రాజయ్య, మహాలక్ష్మి, రాధిక, సంధ్యారాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవ సంఘం డిమాండ్స్

–రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు ఇచ్చిన విధంగా వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.

–రాష్ట్రంలో వికలాంగులందరికీ బ్యాంకులో షురిటి లేకుండా 10 లక్షల లోనివ్వాలి.

–ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్ నిర్వహించాలి

–వికలాంగుల కార్పొరేషన్ లోని డైరెక్టర్ పోస్టులు నియమించాలి

–వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

–వికలాంగులకు జీ. నెం. 56 ప్రకారం మూడు ఎకరాల భూమి ఇవ్వాలి

–రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ ఇవ్వాలి.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## మహేశ్వరం నియోజకవర్గం ని మహానగరంగా తీర్చిదిద్దుతాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం
ఆగస్టు ఒకటో తేదీన మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు లో స్కిల్ యూనివర్సిటీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నట్టు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు.తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.మహేశ్వరం నియోజకవర్గనీ మహానగరంగా,తీర్చిదిద్దబోతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు.నియోజకవర్గం లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగ అవకాశాలు ఆయా రంగాలలో త్వరగా పొందడానికి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందని తెలిపారు నియోజకవర్గంలో కళాశాలలో,మెడికల్,ఎంటర్టైన్మెంట్ హాబ్స్,వివిధ సంస్థల కంపెనీలు వేర్పాటే లక్ష్యంగా పనిచేస్తానని లక్ష్మారెడ్డి తెలిపారు.



## హుస్నాబాద్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

అక్షర విజేత సిద్దిపేటముందుగా పందిళ్ళ గ్రామంలో స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాందటి రమాదేవి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయంతో నెలకొలిపిన ఇందిరా మహిళా శక్తి పౌల్ట్రీ మదర్ యూనిట్ ను సందర్శించి గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా యూనిట్ ఎలా నెలకొల్పింది. ఎన్ని వారాలు పెంచి పెరటి కోళ్ల పెంపకానికి అందిస్తారు దానివలన వచ్చే లాభాలు ఏంటిదని లబ్ధిదారుని మరియు డిఆర్డిఓ ను అడిగి తెలుసుకుని జిల్లాలో నెలకొల్పిన ఈ యూనిట్ ను చూసి స్ఫూర్తి పొంది ఇతర మహిళా సంఘాల వారు యూనిట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చేలా విజయం సాధించాలని అవసరమైన సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళ సంఘాల సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల ఆర్థిక తోడ్పాటు కోసం డైరీ పార్లర్, పాడి ఆవులు / గేదెల యూనిట్, క్యాంటీన్, ఫుడ్ ప్రాసెసింగ్, మీసేవ కేంద్రాలు, మొబైల్ ఫిషరీ రిటైల్ తదితర యూనిట్ 15 వివిధ రకాల యూనిట్లతో మహిళా శక్తి పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా గుడ్లు మరియు మాంసాన్ని అమ్ముకోవచ్చని అన్నారు.

అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో కలిసి మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు కాంప్లెక్స్ లోని రెండవ ఫ్లోర్ ని పరిశీలించారు. మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణకు ఎంపిక చేసిన మహిళా సంఘం సభ్యులకు ఆగస్టు మొదటి వారంలో హైదరాబాదులో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఆ శిక్షణలో క్యాంటీన్ నిర్వహణలో మెలకువలు తెలుసుకొని టిఫిన్స్ తో పాటు నాణ్యమైన రుచికర భోజనాన్ని సరళమైన ధరల్లో అందించి ప్రజల మెప్పును పొందడంతో పాటు మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 12 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో పెండింగ్ ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు మరియు నీటి వసతి కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని మరియు ఆస్పత్రిలో మంజూరైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది వివరాలు మరియు ప్రస్తుతం పనిచేస్తున్న వారి వివరాలను అందించాలని ఆసుపత్రి సూపరింటెంట్ రమేష్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి

మైనార్టీ కార్యదర్శి సయ్యద్ సర్దార్

అక్షర విజేత ములకలపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మైనార్టీ లకు కుట్టు మిషన్లు పంపిణీ గురించి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్. సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది.త్వరలోనే అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని.కుట్టు మిషన్లో పంపకం మీద వచ్చేటువంటి అసత్య ప్రచారాలను కొంతమంది ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం తప్పుడు మాటలు మాట్లాడటం మాట్లాడటం జరుగుతుందని. అలాంటి అపోహాలు ఏమీ పెట్టుకోవద్దు అని పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మైనార్టీలకు చేసింది ఏమిటి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కలె అప్పుడే అది చేయలేదు ఇది చేయలేదు అని బురద చెల్లె ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నేడు నాడు ఎప్పటికీ పేద ప్రజలకు అన్ని సామాజిక ప్రజలందరికీ అండగా ఉండేది అది కాంగ్రెస్ పార్టీకి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ బక్షి. తదితరులు పాల్గొన్నారు,



## రుణమాఫీతో రైతు కుటుంబాలలో నిజమైన సంతోషం.

తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్.

అక్షర విజేత తల్లాడ:సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ పట్టణంలో ప్రధాన కూడలి వద్ద మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు రెండో విడత రుణమాఫీ చేసిన కారణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రైతన్నకి రెండో విడత రుణమాఫీ రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద నిలబడే పార్టీగా రైతుల బాధలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రైతుల రుణమాఫీ తో రైతుల కుటుంబాలలో నిజమైన సంతోషం వెలివేరిసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల పార్టీ నాయకులు, రైతులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

అక్షరవిజేత కోదాడలైట్ మోటార్ వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ.



మల్లేష్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద లైట్ మోటార్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి మాట్లాడారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట రిత్య నేరమని హెవీ లైసెన్స్ కానీ బ్యాడ్జి కలిగి ఉన్న డ్రైవర్లు మాత్రమే డ్రైవింగ్ చేయాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని రాత్రి వేళ డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తగినంత విరామం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రమాదాలు జరగకుండాప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ ఎరగని రామయ్య, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్షన్నర వరకు రుణమాఫీతో రైతుల్లో ఆనందం

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి

అక్షర విజేత:చిగురుమామిడి:ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి ప్రకటించిందని.అయితే ప్రతిపక్షాలు సాధ్యం కాదని ఎద్దేవా చేసినా.సీఎం రేవంత్ రెడ్డి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. రైతులకు రూ.లక్షన్నర వరకు రుణమాఫీ చేసినందుకు రైతులతో కలిసి మంగళవారం ఆనందాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో అపోహలకు తావు లేదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎంత గగ్గోలు పెట్టినా.. రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ మాఫీ చేయడంతో.ప్రతిపక్షాలకు ఏమి మాట్లాడాలో తెలువడం లేదని ఎద్దేవా చేశారు. త్వరలోనే రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందని స్పష్టం చేశారు.



## వరద ముంపుకు శ్వశ్వేత పరిష్కరం లే దా

–న్యూడెమొక్రాసి నాయకులు పున్నంచందు

అక్షరవిజేత:–భూర్గంపహాడ్,గోదావరి ముంపు ప్రాంతం మునిగి పోకుండా వరదలు వచ్చినపుడు వరద ఉద్రుతి మండలం లోని లోతెట్టు ప్రాంతాలు మునిగిపో కుంద శ శ్వేత పారిష్కరంలేదా అని సీపీయం(యమ్ యల్ ) నువ్డెమొక్రాసి పర్తి నాయకులు పున్నం చందు ప్రశ్నంచారు

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## సీ ఈ ఐ ఆర్ తో 10 ఫోన్లు స్వాధీనం



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్లో తదితర ప్రాంతాల్లో పోయిన 10 సెల్ ఫోన్ లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి, ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ అవకాశం సెల్ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. సెల్ఫోన్ అప్పగించిన తర్వాత బాధితులు పోయిందనుకున్న ఫోన్ దొరికినందుకు ఆనందం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రుణమాఫీ హర్షణీయం : కొండల్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** రెండవ విడత రైతు రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు కొండల్ రెడ్డి మంగళ వారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ యువ నాయకుడు క్యాసారం కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయమని, దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని ఏకకాలంలో రుణమాఫీ సాహసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేశారని, రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయభేరి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రాజన్నకు చీరలో ఇమిడిన పట్టు చీర, శాలువ సమర్పణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి, రాజరాజేశ్వరి దేవికి అగ్గి పెట్టిలో ఇమిడే ఓచర్ పట్టుచీర, శాలువాను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లోని దేవాలయాలకు అగ్గిపెట్టెలో ఇమిడే చీరలను, శాలువాలను ఇచ్చానని, వేములవాడ రాజన్నకు సైతం ప్రతి సంవత్సరం ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకుంటున్నానని తెలిపారు. అనంతరం విజయ్ దంపతులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

### కబరస్థాన్ విషయంలో ఘర్షణ

**ఖమ్మం** ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలో రెబ్బవరం గ్రామంలో ముస్లింలకు కేటాయించిన ఖబరస్తాన్ స్థల విషయంలో వివాదం చేలరేగింది. ఆ భూమి తమది అంటూ ఇక్కడ ఖననం చేయొద్దు అంటూ స్థానికులు అడ్డుకున్నారు. ఆ స్థలం ముస్లింలకు కేటాయించిందేనని రెవిన్యూ ఇన్స్పెక్టర్ వివరణ ఇచ్చారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ. 50.28 లక్షలు

**ఆలయ చైర్మన్ బాలాగౌడ్- ఈఓ కృష్ణప్రసాద్- ఇన్స్ పెక్టర్ రంగారావు**

**అక్షరవిజేత,పాపన్నపేట** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి 70 రోజుల హుండీ ఆదాయం రూ. 50 లక్షల 28 వేల 595 రూపాయలు వచ్చిందని ఏడుపాయల ఆలయ కమిటీ ఛైర్మన్ ఎస్ బాలాగౌడ్, ఈఓ కృష్ణప్రసాద్ లు తెలిపారు. మంగళవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో వన దుర్గాదేవి అమ్మవారి హుండీని ఏడుపాయల ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, ఈఓ కృష్ణప్రసాద్, ధర్మకర్తలు, దేవాదాయశాఖ ఇన్స్ పెక్టర్ రంగారావు భక్తుల ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. అమ్మవారి హుండీ ఆదాయం రూ.50 లక్షల 28 వేల 595 రూపాయలు వచ్చింది. హుండి లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, ఈఓ- డిప్యూటీ కమిషనర్ డి కృష్ణప్రసాద్,ఎండోమెంట్ ఇన్స్ పెక్టర్ రంగారావు, ఆలయ ధర్మకర్తలు రాగి చక్రపాణి,ఉప్పరి వెంకటేశం,డి మనోహర్, బాగారెడ్డి,మోహన్ రావు, పెంటయ్య,యాదాగౌడ్,సిద్దిరాములు,శ్రీనివాసరావు, కామారెడ్డి కి చెందిన శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు, ఏడుపాయల ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, పి మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రతాప్ రెడ్డి,రవికుమార్, శ్రీనివాస్ శర్మ, సాయిబాబా, మహేష్, నరేష్, బ్రహ్మాచారి,యాదగిరి,బలరాం, తదితర ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం లో భారీగా పట్టుబడ్డ గంజాయి

**గంజాయి విక్రయిస్తున్న ముఠా ను అరెస్ట్ చేసిన మహేశ్వరం పోలీసులు**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం సరస్వతి గూడ గేట్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు, ముగ్గురు పరారీ, పట్టు పడిన వారివద్ద నుండి 50.42 కేజీల గంజాయి,నాలుగు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్న మహేశ్వరం పోలీసులు.. గంజాయి విలువ 13 లక్షలు . తెలిపారు, నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏ 1 చదల వాడ అనిల్, . ఇతని పై ఇప్పటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో లో 8 కేసులు నమోదయ్యాయి.ఏ 2 గా అమ్మిరెడ్డి వెంకటలక్ష్మి, లను ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఇమే పై ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 4 కేసులు నమోదయ్యాయి మరో ముగ్గురు పరారీ లో ఉన్నారు .గంజాయిని ఒడిశా రాష్ట్రం నుండి తెలంగాణా కు సరఫరా చేస్తున్నారని డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడిన పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సునీతా రెడ్డి డీసీపీ మహేశ్వరం. అడిషనల్ డీజీపీ సత్యనారాయణ ,ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, సిఐ



వెంకటేశ్వర్లు, , ఎస్ఐ వెంకటరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్, టీంను అభినందించాన, డిసిపి సునీత రెడ్డి

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక నిర్బంధాలు ఉద్యమాలను ఆపలేవు

**ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బి . దత్తు నాయక్**

**అక్షర విజేత మహేశ్వరం** కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యమాలను ధర్నాలను చలో అసెంబ్లీ కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రభుత్వాలు ఏఐటీయూసీ జిల్లా జిల్లా కార్యదర్శి బి .దత్తు నాయక్ పి దేవేందర్ గౌడ్ మరియు సిఐటియు మండల నాయకులు శేఖర్, మహేందర్ మరి ఆశ వర్కర్లులను అరెస్టు చేసి మహేశ్వరం పిఎస్ లో ఉంచడం జరిగింది. కార్మిక నాయకులను అక్రమ అరెస్టులతో అప్రజాస్వామిక నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీ దత్తు నాయక్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారుఅసెంబ్లీ సెషన్ నడుస్తున్నందున రాష్ట్రంలోని వివిధ రంగాల ఉద్యోగులు కార్మికులు తమ న్యాయమైన కోరికల పరిష్కార కోసం ఉద్యమాలు నిర్వహించడానికి సన్నద్ధం అయ్యాయని నేడు మున్సిపల్ కార్మికులు రేపు ట్రాన్స్పోర్టు రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇందిరా పార్క్ వద్ద నిరసన ధర్నాలకు పిలుపునిచ్చాయని దీనిని చూసే ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వం ఏఐటియుసి, నాయకులతోపాటు మున్సిపల్ కార్మికులను ముందస్తు అరెస్టులు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు




# రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల

**అక్షర విజేత గజ్వేల్ :( మర్కుక్)** అర్హులకు రెండు విడుదలో రుణమాఫీ కానీయెడల సంబంధిత ఏఈఓ లకు తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి రైతులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ 2024 లో భాగంగా రెండవ విడతగా లక్ష యాభై వేల లోపు రుణాలు కలిగిన రైతుల యొక్క రుణమాఫీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ఈరోజు మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదు నుండి ప్రారంభించడం జరిగింది. మర్కుక్ మండలంలో మొత్తం 630 మంది రైతులకు ఈ దఫలో రుణమాఫీ అయింది అని మండల వ్యవసాయ అధికారి అన్నారు. రైతులు ఎవరైతే అర్హత ఉండి రుణమాఫీ కానీ వారి వివరాలను గ్రామాలలో ఉన్నటువంటి రైతువేదికలలో వారి వివరాలను ఇవ్వగలరని మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి రైతులకు తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు రైతు భీమా తప్పనిసరిగా నమోదుచేసుకోవాలి అని,మర్కుక్ మండలంలోని మర్కక్, ఎర్రవల్లి మరియు దామరకుంట రైతు వేధికలలో 2024 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు చేసుకోవలసినదిగా వ్యవసాయ వ్యవసాయ అధికారులు తెలియజేశారు. రైతు బీమా పథకం కు కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు మరియు రైతు బీమా లో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి అన్నారు. 18సం . నుండి 59 సం లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులు అని తెలిజేశారు. దీనికి గాను రైతు బీమా ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదిక లో వెంటనే సమర్పించగలరని రైతులకు తెలియజేసారు. ఈ అప్లికేషన్ కు రైతులు ఎలాంటి డబ్బులను చెల్లించాల్సిన అవసరం లేదు అని, ఈ డబ్బులను తెలంగాణ ప్రభుత్వం భరిస్తుంది అని మీడియా ముఖంగా తెలిజేశారు. ఏ కారణం చేత రైతు మరణించిన రైతు నామినికి 5లక్షల భీమా అందించబడునుఅని అన్నారు. రైతు భీమా లో పేరు తప్పుగా నమోదు జరిగిన లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించిన లేదా మీరు మీయొక్క నామిని ని మార్చుకోవాలి అనుకున్నా వెంటనే మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులకు దరఖాస్తు చేసుకోగలరు అని తెలిజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ విష్ణువర్ధన్ మరియు భాను శ్రీ మర్కుక్ మండల రైతులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## కళా, సేవా, సాహిత్య రంగంలో విశేష కృషి గాను
## డాక్టర్ చేరాల ప్రకాష్ కుఅమెరికన్ యునివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం

అక్షర విజేత మహేశ్వరంకళా,సేవా,సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు గాను భూదాన్ పోచంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, జానపద గాయకుడు, రచయిత చేరాల ప్రకాష్ కు రెండో గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడు లోని పాండిచ్చేరి కి చెందిన అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ ఆయన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం పాండిచ్చేరి లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవతో పాటు కళా సేవ చేస్తున్నందుకు నన్ను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఆందజేసినందుకు ఏంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయం అకాడమీ ఫౌండర్ బి బాబు విజయన్, తమిళనాడు ఎక్స్ ఎమ్మెల్యే కే ఏ మనోకరన్, రిటైర్డ్ జడ్జ్ డాక్టర్ జె హరిదాస్, డాక్టర్ ఎస్ జ్ఞాన శేఖర్, డాక్టర్ కుమార్ గురు, డాక్టర్ శ్రీధర్ పి, డాక్టర్ ఎస్ రవిచంద్రన్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.



## కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాలు తనిఖీలు

అక్షర విజేత సిద్దిపేటకమిషనరేట్ పరిధిలో మంగళవారం రోజు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 59 నమోదు చేయడం జరిగింది.విౌట్ నెంబర్ ప్లేట్ తో వాహనాలు నడిపే వారిపై 14 కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 59 నమోదు చేయడం జరిగింది, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 14 కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని



జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.వాహన తనిఖీలలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలి

- జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్
- మండల కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు
- 1 కిలో 565 గ్రాం ల గంజాయి పట్టివేత
- గంజాయి విలువ 40 వేలు గా నిర్ధారణ
- గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల రిమాండ్
- రవాణాలో వాడిన రెండు ద్విచ్రవాహనాలను స్వాధీనం

అక్షరవిజేత, తరిగొప్పుల / జనగామ: సినిమాలను మించేలా వ్యవహరిస్తున్న గంజాయి అక్రమ రవాణా ముఠా సభ్యులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నా భయం లేకుండా కొత్త కొత్త దారుల్లో గంజాయి రవాణా చేస్తున్నారు. తాజాగా అలాంటి గంజాయి అక్రమ రవాణా సభ్యులను మంగళవారం తరిగొప్పుల మండల కేంద్రం లోని 13 వ వార్డ్. ఎన్య నాయక్ తండా వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుంచి 1.565 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.గత కొంతకాలంగా తరిగొప్పుల మండల కేంద్రంలో గంజాయి రవాణా అవుతున్నదని గమనించిన పోలీసు అధికారులు రక్కి నిర్వహించి పట్టుకున్నారు. కరీంనగర్ నుంచి తరిగొప్పులకు గంజాయి రవాణా చేస్తున్నారనే పక్క సమాచారం తో పట్టుకొని 5 ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో నిర్వహించిన పత్రిక విలేకరుల



సమావేశంలో జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా బీమదేవర పల్లి మండలం , వీరల గడ్డ గ్రామ పరిధిలోని వంటి మామిడి తండా కు చెందిన భూక్యా రమేష్ (24) , తరిగొప్పుల మండల కేంద్రంలో మటన్ దుకాణం నిర్వహిస్తున్న మహ్మద్ జలీల్ ( 26 ) అనే వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న గంజాయి ని భూక్యా రమేష్ కరీంనగర్ నుంచి తీసుకువచ్చి తరిగొప్పులలో మహ్మద్ జలీల్ కు విక్రయిస్తున్నాడని , జలీల్ ఈ గంజాయి ని రూ.100 మరియు 500 ప్యాకేట్ లుగా విభజించి మండల పరిధిలోని చుట్టూ ప్రక్కల గ్రామాల యువకులకు విక్రీస్తున్నడన్నారు. స్వాదీనం చేసుకున్న గంజాయిని మధ్య వర్తుల సమక్షంలో తూకం వేయించగా 1.565 కిలోల గంజాయి ఉన్నట్టుగా తెలిపారు. వీటి విలువ 40000 రూపాయలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థం గంజాయి నిర్మూలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని , మండలము లో గంజాయి సరఫరా చేసే వారి వివరాలు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలియపరచాలని , తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా తగిన రివార్డ్ ను అందజేస్తామని డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పేర్కొన్నారు. అనంతరం చాక చక్యంగా వ్యవహరించి గంజాయి అక్రమ రవాణా ను పట్టుకున్న తరిగొప్పుల ఎస్సై శ్వేతని మరియు సిబ్బందిని డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో ఎసిపి పార్ధ సారథి , సీఐ సాయి రమణ, ఎస్సై శ్వేత మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## నెల రోజుల పాటు
## పుష్కరిణి మూసివేత

తిరుమల: తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులు.. స్వామి వారి దర్శనానికి ముందు శ్రీవారి పుష్కరిణిలో (కోనేరు) స్నానం చేయడం ఆనవాయితీ. తలనీలాలు సమర్పించిన భక్తులతో పాటుగా ఇతర భక్తులు కూడా కోనేట్లో స్నానం చేసి శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. అయితే ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి నెల రోజుల పాటు మీకు ఆ భాగ్యం దక్కకపోవచ్చు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఉన్న పుష్కరిణిని ఆగస్ట్ 1 నుంచి 31వ తేదీ వరకూ మూసివేయనున్నారు. ఈ నెల రోజుల పాటు శ్రీవారి భక్తులకు కోనేట్లో స్నానం చేసేందుకు వీలుండదు. ఈ విషయాన్ని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.శ్రీవారి పుష్కరిణిలో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి, పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేసేందుకు నెల రోజుల పాటు పుష్కరిణిని మూసివేయనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో నెల రోజులు పుష్కరిణి హారతి కార్యక్రమం ఉండదని తెలిపింది. శ్రీవారి పుష్కరిణిలో నీటిని నిల్వచేయరు. ఈ నీటిని శుద్ధి చేసి మళ్లీ ఉపయోగించుకునేందుకు రీసైక్లింగ్ వ్యవస్థను సైతం ఏర్పాటు చేసుకున్నారు. ఇక నిరంతరంగా నీటిని శుద్ధి చేస్తూ వినియోగిస్తూ ఉంటారు. అయితే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నెలరోజులు కోనేటిని మూసివేసి మరమ్మత్తులు చేపడుతూ ఉంటారు. ఇందులో భాగంగా మొదటి పది రోజులు కోనేట్లోని నీటిని తొలగిస్తారు. ఆ తర్వాత పదిరోజుల పాటు మరమ్మత్తులు చేపడతారు. ఆఖరి పదిరోజుల్లో నీటిని నింపే కార్యక్రమం ఉంటుంది. ఈ మొత్తం పనులను టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం చేపడుతూ ఉంటుంది.

కోదండరామస్వామి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ పవిత్రోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ చేశారు. జులై 31 నుంచి ఆగస్ట్ 2 తేదీ వరకూ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు.ప్రతి ఏడాది మూడు రోజుల పాటు ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పవిత్ర ప్రతిష్ఠ, రెండో రోజు పవిత్ర సమర్పణ, మూడో రోజు వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయి. ఉత్సవాల్లో పాల్గొనాలనుకునే భక్తులు రూ.500 చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చని టీటీడీ తెలిపింది.

### మేడ్చల్ జిల్లాలో
### 886 మంది రైతులకు రుణమాఫీ

మేడ్చల్మేడ్చల్ జిల్లాలో రెండవ విడత రైతు రుణ మాఫీ పథకాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ప్రారంభించారు. జిల్లాలో 886 మంది రైతులకు 7కోట్ల 15 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ రోజు సాయంత్రంలోపు అర్హులైన ప్రతి రైతుకు వారి బ్యాంక్ లోను అకౌంట్లో లక్షన్నారాలోపు రుణ మాఫీ జమ అవుతుందని తెలియజేశారు. రైతుల ఎటువంటి అపోహలకు గురికావద్దని, ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. టెక్నికల్ సమస్యలతో ఎక్కడైనా పొరపాటు జరిగితే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పరిష్కరించుకోవచ్చు అని సూచించారు. రైతు పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

### చరిత్ర సృష్టించిన భారత షూటర్ మనూ భాకర్

ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు



పారిస్ జూలై 30 భారత షూటర్ మనూ భాకర్ చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. మనూ భాకర్ తొలుత మహిళల10మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు. 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు.